నూతనంగా వేసిన బుగ్గ నుంచి కేరెళ్లి వెళ్లే జంటి రోడ్డు

ఏడేండ్లలో.

అభివృద్ధి.. అమోఘం

- ప్రజలకు చేరువైన సుపరిపాలన.. జిల్లా ఏర్పాటుతో కనీవినీ ఎరుగని ప్రగతి
- జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఆయుష్ దవాఖాన
- కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు
- ప్రతి గ్రామానికీ రోడ్లు, గ్రామాల నుంచి జిల్లా కేంద్రం వరకు లింకు రోడ్ల నిర్మాణం
- జిల్లాకు మణిహారంగా మారనున్న మొబిలిటీ వ్యాలీ

ప్రత్యేక జిల్లా ప్రగతిలో మేటి

1990 నుంచి వికారాబాద్ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలన్నది ప్రజల ఆకాంక్ష. మూడు దశాబ్దాల కిందే జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగింది. అప్పటి పాలకులు ప్రత్యేక జిల్లా ఏర్పాటును పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపడంతో 11 అక్టోబర్ 2016లో వికారాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పడింది. దీంతో అన్నిరంగాల్లో వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతూ ప్రగతిలో మేటిగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న కలెక్టరెట్ వికారాబాద్‌కు రావడంతో పాటు పరిపాలన వ్యవస్థ అంత ఒకే చోట ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు తొలిగాయి. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ సౌలభ్యంగా మారింది. పాలన సజావుగా సాగి గ్రామాలు, పట్టణాలు బాగుపడుతున్నాయి. తెలంగాణ వచ్చాక కేసీఆర్ సారథ్యంలో నూతన వికారాబాద్ జిల్లా ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉన్నది.

- జొన్నల బస్వరాజ్, విశ్రాంత ఉపాధ్యాయుడు, తాండూరు.

ప్రభుత్వ వైద్య కళాశాల

వికారాబాద్, అక్టోబర్ 10, (నమస్తే తెలంగాణ): జిల్లా ఏర్పాటై నేటితో ఏడేండ్లు పూర్తి చేసుకొని ఎనిమిదో వసంతంలోకి అడుగుపడింది. ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్న జిల్లాలతోనే సత్వర అభివృద్ధి సాధ్యమని 2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. జిల్లా ఏర్పాటు చేయాలనే వికారాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం కేసీఆర్.., ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే జిల్లాలో గడిచిన ఏడేండ్ల కాలంలో కనీవినీ ఎరుగని అభివృద్ధికిగాను తోడ్పాటునందించారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతంతో కూడిన వెనుకబడిన జిల్లాను సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ప్రగతిపథంలో పయనింపచేశారు. ఉమ్మడి జిల్లాలో కలెక్టర్‌తోపాటు ఇతర జిల్లా అధికారులకు ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు వెళ్లి రావాలంటే ఒకరోజు సమయం పట్టేది, జిల్లా ఏర్పాటు అనంతరం ప్రభుత్వం అమలుచేస్తున్న పలు కార్యక్రమాలతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర జిల్లా అధికారులందరూ నిత్యం క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఏమాత్రం అభివృద్ధి నోచుకోని వికారాబాద్ ప్రాంతం జిల్లాగా ఏర్పాటైన అనంతరం జిల్లా అంతటా ఎంతో ప్రగతి జరిగింది. జిల్లాకు వివిధ అభివృద్ధి పనులుకూగాను ప్రభుత్వం దాదాపు రూ.5వేల కోట్ల వరకు నిధులను విడుదల చేసింది. మెజార్టీ గ్రామ పంచాయతీలకు రోడ్లులేని పరిస్థితి నుంచి ప్రతి గ్రామానికి రోడ్లను నిర్మించడంతోపాటు పంచాయతీ నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి లింక్ రోడ్ల ఏర్పాటు చేశారు. మొమిన్‌పేట్ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎల్లజాన్క్ వాహనాల విడిభాగాల తయారీ యూనిట్ అయిన మొబిలిటీ వ్యాలీ జిల్లాకు మణిహారంగా మారనున్నది. మరోవైపు పేద ప్రజలకు సత్వర వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో జిల్లాకు ప్రభుత్వ వైద్య కాలేజీని మంజూరు చేసి అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ఆయుష్ ఆసుపత్రిని, క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించేందుకుగాను పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని మంజూరు చేసింది. మాతాశిశు సంరక్షణ దవాఖానతోపాటు మున్సిపాలిటీల్లో బస్తీ దవాఖానలు, గ్రామ పంచాయతీల్లో పల్లె దవాఖానలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చి పేదలకు వైద్య సేవలందిస్తున్నారు.

వైద్య కళాశాలలోని లెక్చర్స్ హాల్

ప్రజలకు చేరువైన పాలన..

కొత్త జిల్లాల ఏర్పాటుతో పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకుగాను ప్రతి జిల్లాకు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌లను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. రూ.60 కోట్లతో 33 ఎకరాల్లో నూతన కలెక్టరేట్‌ను నిర్మించింది. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం, చిన్న జిల్లాల ఏర్పాటుతో పాలన ప్రజల ముంగిటకు చేరింది. ఉమ్మడి జిల్లాలో కలెక్టర్‌కు తమ సమస్యలు విన్నవించాలంటే కేవలం సోమవారం ప్రజావాణి వేదికగానే ప్రజలు సమస్యలను విన్నవించుకునేవారు, అయితే చిన్న జిల్లాలను ఏర్పాటు చేసిన అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో అధిక సమయం కేటాయించే విధంగా ప్రభుత్వం సరికొత్త అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంది. కలెక్టర్‌తోపాటు మరో ఇద్దరు అదనపు కలెక్టర్లను నియమించడంతో ప్రజలు నేరుగా వెళ్లి జిల్లా ఉన్నతాధికారులకు తమ సమస్యలను తెలుపుతున్నారు. దీంతో త్వరితగతిన సమస్యలు పరిష్కారమవుతున్నాయి. ప్రస్తుతం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటుండడంతో ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుంది.

జిల్లాకు మొబిలిటీ వ్యాలీ..

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో అతిపెద్ద ప్రాజెక్టు మంజూరు చేసి అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ఆయుష్ ఆసుపత్రిని, క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించేందుకుగాను పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని మంజూరు చేసింది. మాతాశిశు సంరక్షణ దవాఖానతోపాటు మున్సిపాలిటీల్లో బస్తీ దవాఖానలు, గ్రామ పంచాయతీల్లో పల్లె దవాఖానలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చి పేదలకు వైద్య సేవలందిస్తున్నారు.